# కర్మసిద్ధాంతం

(7-వ పుట తరువాయి)

పరుగు పరుగున పోయిశలుపు తట్టింది. తలుపు మనమడుతీశాడు. పెరట్లోకి వెళ్లింది. దొడ్లో ఆవకాయ లేదు. అరుగుమీద జాత్తారవెట్టుకొంటోంది కోడలు.

'సత్తివాయించా స్నానంచేసి ఆవకాయ ఎత్తేవా? నిండుమైలాలివి!' అన్నాది పుల్లమ్మ.

'ఇంకా వయం వెళ్లక వెళ్లక పురాణాని కెళ్లారు' అని అభిమానం చూపించింది కోడలు.

వానా లేదు వొంగడూ లేదు. గాల్తో కొట్టుకుపోయింది.

రాత్రి భోజనా లయాయి. పుల్లమ్మ తిండితిని ఎంగి లాకుతో వీధిలో కొచ్చింది. గుమ్మంలో వీధిపెట్రోమేక్సులైటు వెలుగుతోంది. చేతిలో ఎంగిలాకుని ఎగిరి అందుకోడానికొచ్చింది ఊర కుక్క. 'ఛీఛీఛీ వెధముండా! నీసత్తివాయిం చిరిగడ!' అని కుక్కని కసిరి కొట్టి దూరంగా రోడ్డువారకి ఎంగిలాకుని పారేసింది. కీచుకీ చంటూ పందిపిల్ల వొచ్చి ఎంగిలాకులో మామిడి టెంకని కరుచుకొని కొరకడానికి స్వాధీనం కాక తిప్పలు పడుతున్నాది. దానిమీద ఊర కుక్క 'బొంయ్య'ని పడి పీక కరిచింది. మెడ దగ్గర తెగిపోయి రక్తం బొటబొటకారుతూ, ఏడుస్తూ పడిపోయింది పందిపిల్ల. దొడ్లోంచి తల్లి పంది మదుంకంపు కొడుతూ 'ఘుర్ ఘుర్' మని కుక్కమీదికి యుద్ధాని కొచ్చింది. దానివెంట వొచ్చాయి దాని పదిపిల్లలూ సాలక్కిసాలగా. పక్కవీధిలోంచి కేమకుక్క చప్పుడు కాకుండా వొచ్చిపడ్డాది. ప్లీడరుగారి పెంపుడుకుక్క 'ఒలీవ్యా' ఒచ్చింది. కుక్కలు మూడూ ఏకమై పందుల్ని వెంటపెట్టేయి. కాలభైరవుడిదగ్గర వరాహావతారం పరారీ అయిపోంది. పందిపిల్ల మూలిగి మూలిగి చచ్చింది

కేమకుక్క విస్తర్నంతా తన స్వాధీనం చేసుకొంది. ఊరక్క మూతిపెట్టబోయింది. కేమకుక్క నిప్పులుకక్కుతూ నూచి 'య్యాఁ' అని కరవడానికి పళ్లిగిలించింది 'కుఁయ్యోఁ' అంటూ ఊరకుక్క దూరంగా పోయి తోకముడుచుకుని చూస్తూనిలబడ్డాది. 'ఒలీవ్యా' ఒచ్చివిస్తర్ని లాగింది. కేమకుక్క దాన్నే మనలేదు. 'ఒలీవ్యా' ఆడకుక్క!

పుల్లమ్మంతా చూసింది. పందులమీద జాలి, కుక్కలమీద కోపం వొచ్చింది. కిందరాయిని తీసి షైట్టని కొట్టింది. ఇంతలేమ కుక్కా అన్ని కుక్కల్లాగే 'కయ్యోఁకయ్యోఁ'మని కుంటుకుంటూ పారిపోయింది.

పుల్లమ్మ సంతుష్టిపడి ఇంట్లో కెళ్లి పనులు చక్కబెట్టుకొని పక్కవేసింది. కాని నిద్రపట్ట లేదు ఆవిడ జన్మలో ఏవిషయంమీదా బుర్రతో ఆలోచించి ఎరగదు. ఆవిడ బతుక్కి ఆలోచించవలసిన అవసరం కాని, విషయాలుకాని లేవు. ఆరాత్రిమాత్రం ఎక్కడ్లేని దీర్ఘాలోచనా పట్టుకుంది.

గాంధారికథంతా తనలోతాను పూసగుచ్చి చెప్పకుంది. తెలిసిచేసినా తెలియకచేసినా కర్మ అనుభవించక తప్పదన్నాడు శాస్తుల్లు. సభవుగానే కనబడ్డాది కర్మవాదం. పురాణంలో వాళ్లని పేరక్క ఏమన్నాది?"నవ్వుతూ చెయ్యడం ఏడుస్తూ అనుభవించడం." ఆలోచించగా ఆలోచించగా వెర్రెక్కి పైపోయింది. ఎంగిలాకు పారేస్తే జరిగినకుక్కజట్టీ జ్ఞాపకం వొచ్చింది. పుల్లమ్మతల వేడెక్కింది. ముచ్చమట్లు పోశాయి. గుండె గడగడ లాడిపోయింది.

ఆ కుక్కజట్టీకి తనే కారణం! బద్ధకించకండా తనేకాని కాలుగడుగులువేసి డొక్కులో ఎంగిలాకు పారేస్తే ఆ జట్టీ రాకపోను! పందిపిల్ల ప్రాణాలు దానిమూలంగా పోయాయి! కుక్కల సిద్ధాన్నంరాయితో కొట్టి పాడుచేసింది. వాటన్నిటికీ బ్రహ్మదేముడేం శిక్షలు విధిస్తాడో! చచ్చిపోతున్న పందిపిల్ల కళ్లకి కట్టింది.

'హమ్మో!' అన్నాది పుల్లమ్మ. పందిపిల్ల మూలుగుతూ గింజుకుంటూ నీలుగుతూ కనబడ్డాది.

'హమ్మో!'అని మళ్లా గట్టిగా కేకేసింది పుల్లమ్మ. ఆమెతల గిర్రని తిరిగిపోయింది. పంచప్రాణాలూ ఎగిరిపోయాయి. పెరటితలుపు ధడీమని తీసింది. అవతల కెళ్లింది. తులసికోటకి సాష్టాంగపడిపోయి గట్టిగా వెంకటరమణ మూర్తి పూనినవాళ్లలాగ అరిచింది:

'శ్రీమన్నారాయణమూర్తీ! తండ్రీ! మహాప్రభో! వరప్రసాది నువ్విచ్చిన కొడుకు నా కొక్కడే తండ్రీ! నేను తెలియక చేసిన పాపాలు మన్నించు నాయనా! పందిపిల్ల చచ్చిపోయిందని ఆపాపం నాసత్తిని రుద్దకు బాబో! నా కొడుకుప్రాణాలు కాపాడు. వాడిచేతిమీదుగా నా ప్రాణాలు తీసుకుపో శ్రీమన్నారాయణ మూర్తీ...' అంటూ దండకంలాగ ప్రారంభించింది.

ఆగోలకి కొడుకూ, కోడలూ, పిల్లలూ లేచి వొచ్చేరు.

'ఏమిటే అమ్మ'అని కొట్టి కొడుకు అడిగాడు.

'ఇంకేమిటి కావాలి నాయనా? నీపీకమీదికి తీసుకొచ్చేను. ఆపందిపిల్ల బాధూలాన్ని చచ్చిపోయింది. గాంధారికి వేసినట్టే అశిక్ష నాక్కూడా వెయ్యొద్దని దేముణ్ణి ప్రార్థిస్తున్నాను' అన్నాది పుల్లమ్మ.

'పీడకల లొచ్చింది' అన్నాది కోడలు.

'పీడకల కాదర్రా. పీ కెండిపోతున్నాది. మంచినీళ్లు తెండి చెపతాను' అన్నాది.

నీళ్లు తాగి తాపీగా ప్రాణాలు పోతున్నట్టు హీనస్వరంలో చెప్పింది. పేరక్క ముక్తిమార్గం చూచుకోమండం, పురాణానికి వెళ్లడం, గాంధారి కథ, కౌరవుల చావు, తనమూలాన్ని ఎంగిలాకు పారేస్తే కుక్కజట్టీ, పందిపిల్లచావూ.

'ఒస్సిదిటే! నా ప్రాణాలకేమీ భయంలేదు. కావలిస్తే రోజుకో జంతువుని చంపు నీకేం తభరు లేదు. పోయి పడుకో' అన్నాడు కొడుకు.

'లేదురా. అలాగజరుగుతాయిటరా. తెలిసి చేసినా తెలియక చేసినా పాపకర్మం అనుభవించక తప్పదుటరా' అన్నాదిపుల్లమ్మ.

పేరక్కపాటి ఆపండితుడిపాటి నాకూ తెలుసు. ఈ ప్రపంచంలో పాపం చేసినవాడికి భగవంతుడు శిక్షవెయ్యడంలేదు. ఖూనీలు చేసినవాళ్లు, కొంపలు కూల్చినవాళ్లు బాగానే ఉన్నారు. దేముడు శిక్షచేస్తున్నది అమాయకత్వాన్ని, తెలివి తక్కువతనాన్ని. ఇంతకీ మూలం పేరక్క కదా? దాని సంగతి తెలుసా?"దాండుంప తెగిరి" అందికోడలు. దానికీ ఆఊర్లాంపండితుడికీ......'

'ఏమి టేమిటీ?' అన్నాది పుల్లమ్మ.

'దాని ధైర్యంమీదే ఇన్నాళ్లు ఇక్కడ తిష్ఠవేశాడు'

'నిజమే?'

'అబద్ధ మనుకున్నా వేమిటి?'

'నలభైఏళ్లు దాటినమనిషి, జ్ఞాని'

'నలభై ఏళుదాటినా నీకోడలుకన్నా అదే గట్టిగా ఉంది. జ్ఞానికనకే యీ పనులు'

'కొడుకులున్నారు, ఊరుకొంటున్నారా?'

'ఊరుకోక ఉరెట్టుకొంటారుటే అమ్మా! దానిదగ్గర డబ్బుంది. దెబ్బలాడితే అది పట్టుకొని లేచిపోతుంది. పండితుడితో కాశీకి పారిపోతే పుణ్యంపురుషార్థంకూడా దక్కుతాయి'

'అలాగ చెప్పు. అందికే అంతా పేరక్కని యీసడిస్తూ వొచ్చేరు. ఇదేనా బోడిద్రాపది? ఇంకెవరో అనుకొన్నాను'

'ఇహ వెళ్లు'

'అయితే ఫరవాలేదంటావు?'

'నీ కుహంపెళ్లు' అని కొడుకు ఒక్కకసురు కసిరేడు. అప్పుడు పుల్లమ్మ కుదటపడ్డాది.

కాలచక్రం తిరగడంలో పాపపుణ్యాలపర్యవసానం మరిచిపోయింది పుల్లమ్మ. మళ్లా పనస పండు లాంటి మనమణ్ణి ఎత్తింది. వారసాలపీటలమీద కొడుకూ, కోడలూ కలకల్లాడుతూ కూచున్నారు. వారసాల వంటంతా బ్రాహ్మణ్ణి పెట్టకండా పుల్లమ్మేవండింది. తిన్నవాళ్లంతా పాకం మాబాగుందన్నారు. వచ్చినవాళ్లంతా 'కడుపుచలవ' పుల్లమ్మదన్నారు.

'వాళ్లు చల్లగా పదికాలాలు ఉండడమేనా క్కావలసింది. ఇహాన్నే సెలాగా వెళ్లిపోవలసినదాన్నే. మనమడికి వొడకజంజ్యం పడేస్తే ఆ బూరెముక్కతిని చచ్చిపోతాను'

అన్నాది పుల్లమ్మ.

